ప్రజాశక్తి
శనివారం 27 సెప్టెంబర్ 2025 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్ ప్రారంభం

● సచివాలయాల్లో నమోదు ● అక్టోబర్ వరకు గడువు

● విద్యుత్ రాయితీకి కోత పడుతుందని రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

చేపలు, రొయ్యల చెరవులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. కృష్ణాజిల్లాలో ఆక్వా సాగవుతున్న 19 మండలాల్లోని ఆయా గ్రామాల ఫిషరీస్ సహాయకులు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అక్టోబర్‌లోపు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికే విద్యుత్ రాయితీ వర్తింప చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రక్రియ సాగుతోంది. అయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కారణంగా అరకొరగా అందుతున్న రాయితీ విద్యుత్ కోల్పోవాల్సి వస్తుందని ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు.

కృష్ణాజిల్లాలోని 19 మండలాల్లో లక్షా 7 వేల 861 ఎకరాల విస్తీర్ణంలో ఆక్వా చెరువులు ఉన్నాయి. వీటిలో 10 ఎకరాల విస్తీర్ణంలోపు చెరువులున్న 9,760 మంది ఆక్వా రైతులకు ప్రభుత్వం రాయితీపై యూనిట్ విద్యుత్ రూ.1.50కు సరఫరా చేస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో గత ప్రభుత్వం ఆక్వా జోన్లను తీసుకు వచ్చింది. 60,980 ఎకరాల చెరువులు నాన్ ఆక్వా జోన్‌గా పరిగణించింది. దీంతో రాయితీ పొందే ఆక్వా రైతుల సంఖ్య 4,375కు కుదించుకుపోయింది. ప్రభుత్వ తీరుపై ఆక్వా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో నాన్ ఆక్వా జోన్‌లోని చెరువులను ఆక్వా జోన్‌గా పరిగణించాలని గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు ప్రతిపాదనలను రాష్ట్ర స్థాయి కమిటీ ఆమోదానికి పంపారు.

ఎకరాకు వెయ్యి రూపాయలు

ఎపిఎస్ఎడి చట్టం - 2020 పరిధిలోకి ఆక్వా రైతులను తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టింది. ఆక్వా, నాన్ ఆక్వా జోన్లతో సంబంధంలేకుండా మీసేవ సర్టిఫికెట్ ఆధారంగా ప్రతి

(మిగతా 2లో)

తగ్గిన వరద

బ్యారేజి వద్ద ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 2.35 లక్షల క్యూసెక్కులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానదికి వరద ప్రవాహం క్రమేపీ తగ్గుతోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల నుంచి వరద తగ్గిన నేపథ్యంలో బ్యారేజీకి కూడా క్రమేపీ తగ్గుముఖం పట్టింది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు బ్యారేజీకి 2,39,161 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉందని జల వనరుల శాఖ అధికారులు ప్రకటించారు. దీనిలో కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 4,323 క్యూసెక్కులు, పశ్చిమ ప్రధాన కాల్వకు 4,513 క్యూసెక్కుల నీటిని సాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేశారు. 2,30,325 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. బ్యారేజీ వద్ద పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 10 అడుగుల మేర కొనసాగుతోంది.

ఆకట్టుకున్న 'మహాకాళి' నాట్య రూపకం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం, ఆర్ట్ ఇండియా ఫౌండేషన్ (హైదరాబాద్) సంయుక్త నిర్వహణలో శుక్రవారం పిబి సిద్ధార్థ ఆడిటోరియంలో 'మహాకాళి' కూచిపూడి నాట్యరూపకం ప్రదర్శించారు. డాక్టర్ తడకమళ్ళ అనురాధ నత్య దర్శకత్వం వహించగా, సంగీతం, నట్టువాంగం, గాత్రం దండిభొట్ల శ్రీనివాస వేంకటశాస్త్రి నిర్వహించారు. అనురాధ (జొన్నలగడ్డ) తడకమళ్ళ, కాత్యాయని కనక్, ధూళిపాళ్ళ అపర్ణ, పిబి వైష్ణవి, అనూషా శ్రీనివాస్, ఒగ్గు ప్రవీణ్, బక్కి శీనయ్య, గౌతం తదితర నత్య కళాకారులు తమ ప్రదర్శనతో అలరించారు. లైటింగ్ బసవరాజు పర్యవేక్షించారు. తొలుత సిద్ధార్థ కళాపీఠం ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ లలితప్రసాద్, ఉపాధ్యక్షులు వెల్లంకి నాగభూషణరావు, కార్యదర్శి బి.వి.యస్ ప్రకాశ్, ఆర్ట్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ నత్యదర్శకురాలు ఆచార్య అనురాధ జె.తడకమళ్ళ జ్యోతిప్రకాశనం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అనురాధను కళాపీఠం పక్షాన సత్కరించారు.

ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చెరువును రిజిస్ట్రేషన్ చేస్తారు. దీనికోసం పట్టాదారు పాసు పుస్తకాల జిరాక్స్, పొలం అడంగల్ కాపీ, 1 బి కాపీ, రైతు ఆధార్ కార్డు, రూ.10 స్టాంప్ పేపరుతో కూడిన అఫిడవిట్ ఇవ్వాలి. దీనికి చెరువు ఆటోక్యాడ్ మ్యాప్‌లను మత్స్యశాఖ అధికారులు జత చేస్తారు. సంబంధిత రైతులు ఎకరాకు వెయ్యి రూపాయలు రుసుము చెల్లించిన తర్వాత సచివాలయాల్లోని గ్రామ మత్స్యశాఖ సహాయకులు వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. వారం రోజులకు రిజిస్ట్రేషన్ నెంబర్‌ను రైతులకు అందిస్తారు. ఈ నంబర్ కలిగివున్న చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే రాయితీపై విద్యుత్ సరఫరా చేస్తారు.

తెలుగు భాషా కల్చరల్ అసోసియేషన్ ప్రారంభం

విజయవాడ: తెలుగు భాషకు పట్టం కడుతూ పద్యానికి జీవం పోస్తూ సాహితీరంగాన్ని మెరుగైన స్థితికి అభివద్ధి చేసే లక్ష్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో– తిరుపతి జిల్లా భాక్రాపేట కేంద్రంగా 'తెలుగు భాషా కల్చరల్ అసోసియేషన్'ను స్థాపించినట్లు వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ధనాశి ఉషారాణి పేర్కొన్నారు. స్థానిక గాంధీనగర్ ఆశిష్ స్టూడియోలో అసోసియేషన్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. డాక్టర్ ఉషారాణి అధ్యక్షత వహిస్తూ సాహితీ సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖ సాహితీవేత్తలను ముఖ్యంగా యువ రచయితలు, కవులు, కళాకారులను ప్రోత్సహించే లక్ష్యంగా సంస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా సంస్థ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సుమారు వందమంది ప్రముఖ సామాజిక సేవా కార్యకర్తలు, జర్నలిస్టులు, కవులు, రచయితలు, కళాకారులకు 'తెలుగు మాధురి పురస్కారాలు' అందజేశారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యు.వి.రత్నం సారథ్యంలో తెలుగు భాషలో జాతీయ కవి సమ్మేళనం, సినీ సంగీత విభావరి కూడా విజయవంతంగా జరిగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్ట్ ఆనం చిన్ని (హైదరాబాద్), ప్రముఖ న్యాయవాది హాజరతయ్య గుప్తా, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ

మురళీకష్ణ, సీనియర్ కళాకారుడు సీనియర్ కళాకారుడు జి.వి.రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. 'ఇస్కాన్ నాట్య నిలయం' చిన్నారులు బి.జ్యోతికాసాయి, జ్ఞానేశ్వరి, తారిణి నత్యాలు– గాయనీ గాయకులు డా.ధనాశి ఉషారాణి, యు.వి.రత్నం, మల్లేశ్వరి, రేష్మా, నెల్సన్, కొండేటి శ్రీదుర్గా నాగమణి తదితరులు పాడిన సినిమా సోలో, డ్యూయెట్ సాంగ్స్ అలరించాయి.

దుర్గగుడి పాలక మండలి నియామకం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : దుర్గగుడి పాలక మండలి నూతన సభ్యులుగా 16 మందిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా బొర్రా రాధాకష్ణని నియమించిన ప్రభుత్వం... తాజాగా 16 మంది సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసింది. విజయవాడ పశ్చిమకు చెందిన అవ్వారు శ్రీనివాసరావు (బిజెపి), విజయవాడ సెంట్రల్‌కు బడేటి ధర్మారావు (టిడిపి), మైలవరంనకు చెం–న గూడపాటి వెంటక సరోజినీ దేవి (టిడిపి), రేపల్లెకు చెందిన జీవీ నాగేశ్వర్ రావు (టిడిపి), హైదరాబాద్ వాసి హరికష్ణ (టిడిపి), తాడిపత్రికి చెందిన జింకా లక్ష్మీ దేవి (టిడిపి), నందిగామకు చెందిన మన్నె కళావతి (టిడిపి), దెందులూరుకు చెందిన మోరు శ్రావణి (టిడిపి), విజయవాడ పశ్చిమకు చెందిన పద్మావతి ఠాకూర్ (జనసేన), నెల్లూరు రూరల్‌కు చెందిన పనభాక భూ లక్ష్మి (టిడిపి), విజయవాడ సెంట్రల్‌కు చెందిన పెనుమత్స రాఘవ రాజు (బిజెపి), పెనమలూరుకు చెందిన వెలగపూడి శంకర్ బాబు (టిడిపి), విజయవాడ పశ్చిమకు చెందిన సుకాసి సరిత (టిడిపి), నందిగామకు చెందిన తంబాళపల్లి రమాదేవి (జనసేన), తెనాలికి చెందిన తోటకూర వెంకట రమణారావు (జనసేన), పెనమలూరుకు చెందిన అన్నవరపు వెంటక శివ పార్వతి (టిడిపి)లను కమిటీ సభ్యులుగా నియమించింది. చైర్మన్‌గా బొర్రా రాధాకష్ణ (గాంధీ) నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

చేసేది గోరంత... ప్రచారం కొండంత...

కూటమి ప్రభుత్వ హామీలపై మాజీ మంత్రి పేర్ని

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి వారిని పక్కదారి పట్టించేందుకు సినిమా సెట్టింగులు, హడావిడి కార్యక్రమాలు చేస్తోందని మాజీమంత్రి పేర్ని నాని విమర్శించారు. మచిలీపట్నంలో తన నివాసం వద్ద ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 16 నెలలుగా చేస్తున్న హంగామాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. డిఎస్‌సి ఉద్యోగ నియామక పత్రాల పేరుతో సినిమా ఈవెంట్ నిర్వహించారన్నారు. ఎన్నికల ముందు 25 వేల పోస్టులని, ఎన్నికల తర్వాత జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పోస్టులను కూడా కలిపేసుకున్నారని విమర్శించారు. 2 లక్షల 14 వేల మందికి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చారని, వైద్యం రంగంలోనే 51,387 మంది నియామకాలను భర్తీ చేశారని గుర్తుచేశారు. అయినా టిడిపి నేతల్లాగా ఏ రోజూ ఇలాంటి హంగామా చేయలేదన్నారు. టిడిపి హయాంలో 1998 డిఎస్‌సి అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, వారికి వైసిపి ప్రభుత్వం న్యాయం చేసిందని అన్నారున. కైకలూరు ప్రజల కష్టాలు ఎమ్మెల్యే కామినేనికి పట్టవన్నారు. ప్రజల కష్టాల గురించి మాట్లాడటం చేతకాదన్నారు. కామినేనికి అర్జంట్‌గా మంత్రి అయిపోవాలన్న ఆరాటం కనిపిస్తోందన్నారు.

PUBLIC NOTICE

IN THE COURT OF THE IX ADDL DISTRICT AND SESSIONS JUDGE, KOVVURU

O.S.No.14/2024

Between:

Kuniketi Sudharani ...Plaintiff

And

Kuniketi Kotilingam And 3 others ...Defendants

To:

D2: Kuniketi Rambabu, S/o. Koti Lingam, R/o. D.No. 2-45/3, Himasagar Herbal Nutrition, R.K Good Time Back Street, Revathi Centre, Machilipatnam.

Whereas, the plaintiff has filed the suit against the defendants for partition of the plaint schedule property among the plaintiff and defendants, Whereas the Hon'ble court ordered notice to you and posted the matter for your appearance. Therefore, you are called upon to appear befour the Hon'ble Court **on 08-10-2025 at 10-30 A.M.**, and state your objections if any, else the matter will be decided in your absence.

PYDI VENKATA RAJU

Eluru — Advocate, Eluru

Date: 25-09-2025 — Cell: 98851 99811

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,

ఓ.యస్.నెం. 225/2017

బిట్వీన్ :

1. గుదిబండి రాజేంద్రప్రసాదరెడ్డి
2. గుదిబండి శ్రీనివాసరెడ్డి .....వాదులు

ఎదిరి

1. ఆరుమళ్ళ నాగిరెడ్డి (డైడ్)
2. ఆరుమళ్ళ సాంబ్రాజ్యం (డైడ్)
3. గుదిబండి శివ కమల వగైరాలు ... ప్రతివాదులు

టు:

15) భీమిరెడ్డి సీతమ్మ అలియాస్ లక్ష్మీసీత భర్త వెంకటరెడ్డి, డోర్ నెం. 8–44, ఎండోమెంట్స్ కాలనీ, తనిష్ తోపు, కానూరు, విజయవాడ

నోటీసు

ఈ నెంబరున ఈదావాలో పై వాదులు మీమీద గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రేషన్, పెనుమూలి గ్రామం తాలూకు జాయింటు ఆస్తుల కొరకు పార్టిషన్ కొరకు పై కోర్టులో దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీరు ఇంతకుముందు ప్లీడరు గారిని నియమించుకొని వున్నారు. సదరు మొదటివాది అయిన గుదిబండి రాజేంద్రప్రసాదరెడ్డి గారు తన సాక్ష్యము పైకోర్టులో దాఖలు చేసుకొని వున్నారు. మీరు సదరు ప్లీడరు గారిని మార్చుకొనినందున శ్రీ కోర్టువారు మీకు నోటీసులు ఆర్డరు చేసి వున్నారు. మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపిననూ, మీరు కావాలని తీసుకొనకుండగా, కాలయాపన చేయు చున్నారు. మీ అందరూ ఒకే కుటుంబమునకు చెందిన రక్త సంబంధీకులై వున్నారు. పైన ఉదహరించిన గుదిబండి రాజేంద్రప్రసాదరెడ్డి గారిని క్రాస్ ఎగ్జామిన్ చేయుట కొరకు ది.9–10–2025న వాయిదా వేయబడి వున్నది, కాబట్టి మీరు స్వయముగా కానీ, మీప్లీడరు గారి ద్వారా కానీ పై కోర్టులో హాజరు అయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు ఎక్సుర్టీగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము //

వాయిదా : 9–10–2025

ఇట్లు,
ఆరిమండ రామిరెడ్డి
వేమూరి రాజశేఖర్,
వాదుల తరుపు న్యాయవాదులు
తెనాలి, గుంటూరు జిల్లా
సెల్ నెం. **9440227079**

కార్య నిర్వాహక ఇంజనీరు కార్యాలయము

ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం

ఆర్.సి. నెం.3/డి.బి/ఎ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి./2025–26 **తేది.25.09.2025**

వేలంపాట నోటీసు

విషయము:– ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం– పామర్రు మండలం మరియు గ్రామంలో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహము లోని (పాత భవనమును) ఉన్నది ఉన్నట్లుగా పడగొట్టి దానిలో మెటీరియల్స్ తీసికొనుపోవు నిమిత్తము బహిరంగ వేలం ది.06.10.2025 మధ్యహ్నం 12.00 గంటలకు నిర్వహించుట – గురించి,

సూచిక :– ఆర్.సి.బి1/259/2025, తేది.23.09.2025 జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్, కృష్ణా, మచిలీపట్నం.

– – –

పై సూచికలో పేర్కొన్న ప్రకారము పామర్రు మండలం మరియు గ్రామంలో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహము లోని (పాత భవనమును) ఉన్నది ఉన్నట్లుగా పడగొట్టి దానిలో మెటీరియల్స్ తీసికొనుపోవు నిమిత్తము బహిరంగ వేలం ది.06.10.2025 మధ్యహ్నం 12.00 గంటలకు పామర్రు మండలం మరియు గ్రామంలో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహము అవరణములో దిగువ షరుతులతో నిర్వహించుటకు నిర్ధారించడమైనది.

వేలము షరతులు :

1. వేలం పాటలో పాల్గొనదలచినవారు ప్రతిపాటదారుడు రూ.5000/– ధారవత్తు సొమ్మును కార్యనిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి పేరున డిడి రూపంలో లేదా నగదుగాని తేది.06.10.2025వ తేదిన ఉదయం 11.00 గం? లోపు చెల్లించి పాటలో పాల్గొనవలెను.
2. హెచ్చు పాటదారునకు కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి అమోదం పొందినపిదప మాత్రమే సదరు పాత భవనమును తోలగించుటకు అప్పగించబడును.
3. వేలంపాటను కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి అమోదం పొందిన తదుపరి ధారవత్తు సొమ్ముపోను మిగిలిన సొమ్ము మొత్తము కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి పేరున డిడి రూపంలో లేద నగదు రూపంలో గాని అదే రోజు 4.00 గం? లోపు చెల్లించిన తదుపరి పాత భవనమును తొలగించుటకు అనుమతించబడును. లేనిచో అతను చెల్లించిన ధరావత్తు సొమ్ము రూ.5000/– లు తిరిగి ఇవ్వబడదు.
4. వేలంపాట అమోదించిన పిదప 7 రోజులలో సదరు పాత భవనమును తొలగించివలెను. అట్లు తొలగించనియెడల అతని పాట రద్దు పరచబడును.
5. సదరు పాటను ఏకారణము చేతనైననూ నిలుపుదలచేయుటకు, లేక రద్దు పరచుటకు కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారికి పూర్తిఅధికారము కలదు.
6. ధరావత్తుసోమ్ము డిడి రూపంలో చెల్లించు పాటదారులు ఈ నోటీసు వెలవడిన తేది నుండి 06.10.2025 తేదిలోపల డిడి తీసుకొనవలెను.

సం/– కార్య నిర్వాహక ఇంజనీరు,
ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ,
అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం

కార్య నిర్వాహక ఇంజనీరు కార్యాలయము

ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం

ఆర్.సి. నెం.3/డి.బి/ఎ.పి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి./2025–26 **తేది.25.09.2025**

వేలంపాట నోటీసు

విషయము :– ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం– మొవ్వ మండలం మరియు గ్రామంలో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలూరు వసతి గృహము లోని (పాతభవనమును)ఉన్నది ఉన్నట్లుగా పడగొట్టి దానిలో మెటీరియల్స్ తీసికొనుపోవు నిమిత్తము బహిరంగ వేలం ది.08.10.2025 మధ్యహ్నం 12.00 గంటలకు నిర్వహించుట – గురించి.

సూచిక:– ఆర్.సి.బి1/259/2025, తేది.23.09.2025 జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్, కృష్ణా, మచిలీపట్నం.

– – –

పై సూచికలో పేర్కొన్న ప్రకారము మొవ్వ మండలం మరియు గ్రామంలో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలూరు వసతి గృహము లోని (పాత భవనమును) ఉన్నది ఉన్నట్లుగా పడగొట్టి దానిలో మెటీరియల్స్ తీసికొనుపోవు నిమిత్తము బహిరంగ వేలం ది.08.10.2025 మధ్యహ్నం 12.00 గంటలకు మొవ్వ మండలం మరియు గ్రామంలో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలూరు వసతి గృహము అవరణములో దిగువ షరుతులతో నిర్వహించుటకు నిర్ధారించడమైనది.

వేలము షరతులు:

1. వేలం పాటలో పాల్గొనదలచినవారు ప్రతిపాటదారుడు రూ.5000/– ధారవత్తు సొమ్మును కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి పేరున డిడి రూపంలో లేదా నగదుగాని తేది.08.10.2025వ తేదిన ఉదయం 11.00 గం? లోపు చెల్లించి పాటలో పాల్గొనవలెను.
2. హెచ్చు పాటదారునకు కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి అమోదం పొందిన పిదప మాత్రమే సదరు పాత భవనమును తొలగించుటకు అప్పగించబడును.
3. వేలంపాటను కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి అమోదం పొందిన తదుపరి ధారవత్తు సోమ్ముపోను మిగిలిన సొమ్ము మొత్తము కార్య నిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి పేరున డిడి రూపంలో లేద నగదు రూపంలో గాని అదే రోజు 4.00 గం౹౹ లోపు చెల్లించిన తదుపరి పాత భవనమును తొలగించుటకు అనుమతించబడును. లేనిచో అతను చెల్లించిన ధరావత్తు సొమ్ము రూ. 5000/– లు తిరిగి ఇవ్వబడదు.
4. వేలంపాట అమోదించిన పిదప 7 రోజులలో సదరుపాత భవనమును తొలగించివలెను. అట్లు తొలగించనియెడల అతని పాట రద్దు పరచబడును.
5. సదరు పాటను ఏకారణము చేతనైననూ నిలుపుదలచేయుటకు, లేక రద్దు పరచుటకు కార్యనిర్వాహక ఇంజనీరు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారికి పూర్తి అధికారము కలదు.
6. ధరావత్తుసోమ్ము డిడి రూపంలో చెల్లించు పాటదారులు ఈ నోటీసు వెలవడిన తేది నుండి 08.10.2025 తేదిలోపల డిడి తీసుకొనవలెను.

సం/– కార్య నిర్వాహక ఇంజనీరు,
ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌళిక సదుపాయ,
అభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా, మచిలీపట్నం

కిల్కారి సేవలను ఉపయోగించుకోవాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గర్భిణీలు, బాలింతలు కిల్కారి సేవలను ఉపయోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.వెంకట్రావ్ సూచించారు. కిల్కారి సేవలు పై శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మాత శిశు మరణాలు తగించాలని కేంద్ర ప్రభుత్వం ఈ కిల్కారి కాల్ సర్వీస్ ని ప్రవేశపెట్టిందన్నారు గర్భిణీ 4 వ నెల మొదలుకొని బిడ్డ వన్ ఇయర్ వచ్చే వరకు కిల్కారి కాల్స్ వస్తాయని, వాయిస్ కాల్స్ వారానికి ఒక సారి వస్తాయని, తల్లీ బిడ్డ ల ఆరోగ్య క్షేమ సమాచారం అందజే స్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600103660 , ఈ కాల్ నెంబర్ ని గర్భిణీ మొబైల్ లో సేవ్ చేసుకున్నట్లయితే కాల్ వచ్చినపుడు ఎత్తి పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారన్నారు. ఒక వెళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి వినవచ్చున్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వైద్య జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ ప్రేమ్ చాంద్ ప్రోగ్రామ్స్ ఆఫీసర్స్, కిల్కారి రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ బి రాజు లు పాల్గొన్నారు.

నేడు 'డయల్ యువర్ డిఎం'

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ ప్రయాణ అవసరాలపై సూచనలు సలహాలు ఫోన్ ద్వారా తెలపాలన్నారు. ప్రయాణికులు 9959 225466 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు.

రహదారి చదును

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలోని పశు వైద్యశాలలో వర్షాకాలం కారణంగా నీరు నిల్వ ఉండడం వల్ల ప్రజలు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అ విషయం కూటమి నాయకుల దృష్టికి రావడంతో ముందుకు వచ్చి సమస్యను తీర్చే దిశగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భాగంగా కూటమి నేతలు కొండవీటి కోటి, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, దాసం రామకృష్ణ, కొండవీటి నాని, మాదాసు వినయ్ నిధుల సహకారంతో పశువైద్యశాల పరిసరాలలో ఇసుకను తొలించి దారిని సదును చేయించారు. దీంతో అక్కడికి వచ్చే ప్రజలు, పశువైద్యులు, గ్రామస్తులు సులభంగా రాకపోకలు సాగించే పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా టీడీపీ నేత తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) కూటమి నేతలతో కలిసి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.

పని గంటల పెంపునకు వ్యతిరేకంగా పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి-గన్నవరం : కూటమి ప్రభుత్వం పని గంటల భారాన్ని పెంచుతూ అసెంబ్లీలో చేసినటువంటి తీర్మానానికి వ్యతిరేకంగా కార్మికులంతా పోరాటం చేయాలని సిఐటియు జిల్లా క్లస్టర్ కార్యదర్శి బేతా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గన్నవరం మండలం సూరంపల్లి క్లస్టర్లో కంపెనీల వద్ద కార్మికులతో గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. సిఐటియు నియోజకవర్గ ఇన్చార్జ్ తాతబ్బాయి అధ్యక్షత వహించారు. బేతా శ్రీనివాసరావు మాట్లాడుతూ 13 గంటల పని విధానం కార్మిక వర్గానికి గొడ్డలి పెట్టు వంటిదన్నారు. 8 గంటల పనితోనే కార్మికులు అనేక ఇబ్బందులు, వేతనాలు చాలక కష్టాలు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ క్రమంలో వేతనాలు పెంపుపై ఆదేశాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం 13 గంటల పని విధానానికి మద్దతు పలకడం కార్మిక వర్గ శ్రమ దోపిడీకి దారులు తీసినట్టు అవుతుం దన్నారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి రావాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరావు, ఉంగుటూరు మండల సిఐటియు నాయకులు చినబాబు, సిఐటియు గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి బెజవాడ తాతబ్బాయి, నాయకులు రాంబాబు, కైలే ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వైద్యుల వినతి

డిఎంహెచ్‌ఒకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న ప్రభుత్వ వైద్యుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారానికై ఆందోళన బాట పట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పి. దీప్తి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎ. వెంకట్రావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇన్-సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించాలని, టైమ్-బౌండ్ ప్రమోషన్లు అమలు చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పేపై 50 శాతం ట్రైబల్ అలవెన్స్, నోషనల్ ఇన్‌క్రిమెంట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్రన్న సంచార చికిత్స కింద వైద్యులకు రూ. 5 వేలు అలవెన్స్, నేటివిటీ అండ్ అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యల పరిష్కారం చేయాలన్నారు. పిహెచ్సి వైద్యులకు ఖచ్చితమైన పని గంటలు, స్థిరమైన వారాంతపు సెలవులు, స్పష్టమైన జాబ్ చార్ట్, విషపూరితమైన పని వాతావరణం తగ్గించే చర్యలు తీసుకోవాలన్నారు. తగినంత స్టాఫ్ నర్సులు లేకపోయినా కఠిన పరిస్థితుల్లో పనిచేస్తున్న వాస్తవాలను గుర్తించాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ విజయకుమార్, కోశాధికారి డాక్టర్ బి. అరుణ్ కుమార్, ఈసి మెంబర్లు డాక్టర్ సూర్య, డాక్టర్ నిరీక్షణ, డాక్టర్లు పాల్గొన్నారు.

వ్యవసాయంలో సాంకేతికతతో ఖర్చులు తగ్గుదల

ప్రజాశక్తి-అవనిగడ్డ : వ్యవసాయంలో ఉత్పత్తి ఖర్చులు తగ్గించేందుకు వ్యయ నియంత్రణ సాంకేతికతలు రైతులకు ఎంతగానో ఉపకరిస్తాయని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ డి సుధారాణి తెలిపారు శుక్రవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని అశ్వరావు పాలెం గ్రామంలో రైతులకు వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకునే విధానాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుధారాణి మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా ఎరువుల వినియోగం, సమగ్ర పంట నిర్వహణ, సేంద్రియ ఎరువుల వినియోగం యాంత్రిక సాంకేతి కతలు, డిజిటల్ వ్యవసాయ సాధనాలు అనుసరించడం ద్వారా రైతులు 20 నుండి 30 శాతం వరకు ఖర్చులు తగ్గించుకోవచ్చునని తెలిపారు. రైతులు ఈ పద్ధతులను విస్తతంగా ఆచరణలో పెట్టి అధిక లాభాలు సాధించవచ్చు అని చెప్పారు. సస్య పోషణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటలక్ష్మి, సస్యస్ రక్షణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కే రేవతులు వరి పైరు లో వచ్చే తెగుళ్ల చీడపీడల నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ బి నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డంకి కాకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎ. వెంకట్రావు తెలిపారు. తెనాలి డబుల్ హార్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లెప్రా సొసైటీ ద్వారా జిల్లాలో ఎంపికైన పదిమంది పేద, బలహీన వర్గాల విద్యార్థులకు శుక్రవారం ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సహాయం చేయటం విద్యార్థులకు మంచి ప్రోత్సాహంగా ఉంటుం దన్నారు. సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ రాధిక మాట్లాడుతూ కుష్టు, బోదకాలు వంటి వ్యాధుల బాధితుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రాజెక్ట్ అసోసియేట్ అబ్దుల్ వహీద్ బాషా, డిఎన్ఎంఓ డాక్టర్ వేణు గోపాల్, నాగవాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో అధికారుల విచారణ

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో వేలాది మందికి వైద్యం అందించే సర్వజన ఆసుపత్రి సెక్యూరిటీ సూపర్వైజర్ బెల్లంకొండ రాజు, అతని తండ్రి బెల్లంకొండ కోటేశ్వర రావు ఆరాచకాలపై కిందిస్థాయి సిబ్బంది గగ్గోలు పెడుతున్నారు. వీరిపై వైద్య ఆరోగ్య శాఖకు పలుమార్లు ఫిర్యాదులు వెళ్ళగా విచారణ కమిటీ శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి విచారణ చేపట్టింది. ఆస్పత్రిలో పనిచేసే సానిటరీ సూపర్వైజర్స్, వర్కర్లు, డ్యూటీ అటెండర్లు, సెక్యూరిటీ గార్డులు, గవర్నమెంట్ టీచింగ్ జనరల్ ఆసుపత్రి సిబ్బంది వైద్య కళాశాల సిబ్బంది అందరూ సంయుక్తంగా తండ్రీకొడుకుల సాగిస్తున్న అరాచకాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. మామూలు రోజుల్లో ఏనాడు విధులకు హాజరుకాని బెల్లంకొండ రాజు ఆసుపత్రికి ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు విజిట్ కి వస్తున్నారు అటే మాత్రం ప్రత్యక్షమై అన్ని తానే చక్క పెడుతున్నట్లుగా హడావిడి చేస్తాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ కమిటీ తీసుకున్న చర్యలపై సర్వజన ఆస్పత్రి సూప రిండెండెంట్ డాక్టర్ ఆశలతను వివరణ కోరగా విచారణ పూర్తికాలేదని, శనివారం కూడా విచారణ కొనసాగుతుందన్నారు.

కార్మికులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-పామర్రు : ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సిహెచ్ సి)లలో ఫస్ట్ ఆబ్జెక్ట్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు 4 నెలలుగా ఏజెన్సీ వారు జీతాలు చెల్లించటలేదని తక్షణమే వారికి జీతాల చెల్లింపు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.గంగాధర్ ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు వేము పెదబాబు కోరారు.పామర్రు సిఐటియు కార్యాలయంలో వారు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 8 సిహెచ్ సెంటర్లలో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ వారు ఫస్ట్ ఆబ్జెక్ట్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ కార్మికులను నియమించుకున్నారని, ఆ ఏజెన్సీ పిఆర్ఓ కష్ణ ప్రసాద్ ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. దీంతో జీతాలు వస్తాయో, రావో కూడా తెలియడం లేదని కార్మికులు వాపోతున్నారన్నారు.

విద్యార్థులకు ఆటోమొబైల్‌లో శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సమగ్ర శిక్షా కార్యక్రమం కింద జెడ్పీహెచ్ఎస్ (జిల్లా పరిషత్ హై స్కూల్), కవుతరం లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆటోమోటివ్ ట్రేడ్‌పై పదిరోజుల ఇంటర్న్‌షిప్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుని పర్యవేక్షణలో, జిసిడిఒ వొకేషనల్ ట్రైనర్ నిమ్మకూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఇంటర్న్‌షిప్ లో విద్యార్థులు ఆటోమొబైల్ రంగానికి చెందిన ప్రాథమిక సాంకేతిక నైపుణ్యాలపై శిక్షణ కల్పిస్తున్నారు. గుడ్లవల్లేరు ప్రాంతానికి చెందిన ప్రముఖ మెకానికల్ గ్యారేజీల యజమానులు చుక్క ఉపేంద్ర, కిషోర్, మరియు ఫరాద్ లు ఈ కార్యక్రమానికి మద్దతుగా ముందుకొచ్చి విద్యార్థులకు ప్రత్యక్షంగా శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నైపుణ్య అభివద్ధికి తోడ్పడటంతో పాటు, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను తెలుసుకునే దిశగా వారిని మార్గనిర్దేశనం చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - గుడివాడ : రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ఎంఎస్పి చట్టబద్ధత గురించి, ప్రభుత్వ సంస్థల ద్వారా రైతు ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ హస్తగతం చేయరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కమిటీ సమావేశం కోసూరి శివ నాగేంద్రం అధ్యక్షతన గుడివాడలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం సీనియర్ నాయకులు గూడపాటి వెంకటేశ్వరరావు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారు. అనంతరం కృష్ణ జిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు రైతుల ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు ,ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతులకు, కౌలు రైతులకు సరిపడా యూరియా అందించాలని, ఆక్వారైతంగం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని,ఆదుకోవాలని, రైతాంగం అప్పులను ఒకేసారి రెండు లక్షలు వరకు ప్రభుత్వాలు రద్దు చేయాలని తీర్మానం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న వై. కేశవరావు

మండలి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివి సీమ సమగ్ర అభివద్ధికి మండలి వెంకటకష్ణారావు విశేష కృషి చేశారని తూర్పు కృష్ణ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం అవనిగడ్డలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలు సందర్భంగా కృష్ణారావు విగ్రహానికి పీసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, కోడూరు మండలం రామకష్ణాపురం మాజీ సర్పంచ్ అద్దంకి పాండురంగారావు, నీటి సంఘం అధ్యక్షులు గంజాల సుందర రావు, కూటమి నాయకులు పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, డిసి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, డి సి అధ్యక్షులు రేపల్లె రవీంద్ర పాల్గొన్నారు

లంకేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని నాగాయతిప్ప ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ సీఈఓ భోగాది లంకేశ్వరావు (54) మృతిచెందారు. గత 30 సంవత్సరాలుగా సహకార సంఘంలో విధులు నిర్వహిస్తున్న లంకేశ్వరరావు అనారోగ్య కారణాలతో విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. వారి స్వగ్రామం పెద్దకళ్ళేపల్లిలో లంకేశ్వరరావు భౌతిక కాయాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు, నాగాయతిప్ప పీఏసీఎస్ చైర్ పర్సన్ బల్లా సీతారాంప్రసాద్ సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించారు. పీఏసీఎస్ తరపున చైర్ పర్సన్ బల్లా సీతారాం ప్రసాద్ రూ.15 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. మోపిదేవి కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ సయ్యద్ సల్మా సుల్తానా, మోపిదేవి మండల సహకార సంఘాల కార్యదర్శులు శ్రీనివాసరావు నాగమల్లేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.

ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

ప్రజాశక్తి-వత్సవాయి : ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. పెనుగంచిప్రోలు మండలం వెల్దుర్తిపాడు గ్రామానికి చెందిన తంబళ్ల నారాయణ డిఎస్‌సిలో టిజిటిగా ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ చేతుల మీదుగా నారాయణ అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కలను సహకారం చేసుకోవటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

యువత నైపుణ్యం పెంచుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ ప్రారంభించారు. యువత అకాడమిక్ విద్యతోపాటు సాఫ్ట్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ప్లేస్మెంట్ అధికారి ఆకురాతి మోహన్ బాబు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 139 మంది అభ్యర్థులు హాజరు కాగా 63 మందిని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయబడ్డారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు సంబంధిత కంపెనీలు ఆఫర్ లెటర్లు అందజేసి శిక్షణ కల్పిస్తారన్నారు. జాబ్ మేళాలో ఇన్నోసోర్స్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్‌ఆర్‌ఎం) శ్రీనివాసరావు, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ (హెచ్‌ఆర్‌ఎం) పవన్ కుమార్, సుజనాల ఎనర్జీ లిమిటెడ్ (హెచ్‌ఆర్‌ఎం) లక్ష్మీ వరప్రసాద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్‌వలి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి నాగుల్ మీరా, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చరణ్ పాల్గొన్నారు.

రూ.30 లక్షల నగదుతో అమ్మవారి అలంకరణ

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలంలోని పెద్దాపురం గ్రామంలో దసరా శరన్నవరాత్రులను ఘనంగా జరుగుతున్నాయి. 5వ రోజు దుర్గమ్మను లక్ష్మీదేవి అవతారంతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కోటేరు లక్ష్మి కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులతో కలిసి రూ.30 లక్షల నగదుతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. అర్చకులు వెంకట శివరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, మాజీ సర్పంచ్ ఆవుల మాధవి పాల్గొన్నారు

ఎలిస్టా అత్యాధునిక ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టెక్నోడోమ్ గ్రూప్ కింద అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్లలో ఒకటైన ఎలిస్టా కొత్త అత్యాధునిక తయారీ ప్లాంట్‌ను ప్రారంభించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ గౌరవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కడపలోని ఈ ప్లాంట్ రూ.250 కోట్ల దశలవారీ పెట్టుబడితో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇది ఎలక్ట్రానిక్స్ తయారీలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఈ ప్లాంట్ 1.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉందని, మొదటి దశలో ఇది సంవత్సరానికి ఒక మిలియన్ స్మార్ట్ టీవీలు, 1మిలియన్ ఎల్ఈడీ మానిటర్లను తయారు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. 2వ దశలో ఎలిస్టా వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, స్మార్ట్ ఉపకరణాల తయారీతో కార్యకలాపాలను విస్తరించాలని యోచిస్తోందని తెలిపారు. ఈ ప్లాంట్ దాదాపు 500 మందికి ఉపాధి కల్పిస్తుందని వెల్లడించారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వ ఆధీనంలోని మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వ ప్రైవేటీకరణ చేయటాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, వైసిపి ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం తిరువూరు పట్టణంలోని ఫ్యాక్టరీ సెంటర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తిరువూరు ఆర్‌డిఒ కె.మాధురికి వినతి పత్రం అందజేశారు. వైద్య విద్యను పేదలకు దూరం చేయొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, మేకల నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు ఎస్.నాగేశ్వరరెడ్డి, ఎస్వీ భద్రం, బి.వెంకటేశ్వ రరావు, ఎ.రవి, ఎం. చింతయ్య, వైసీపీ పట్టణ, మండల అధ్యక్షులు చలమాల సత్యనారాయణ, తాళ్లూరి నవీన్, కాలసాని నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు, జడ్పీటీసీ యరమల రామ చంద్రారెడ్డి, పాల్గొన్నారు.

వైభవంగా బతుకమ్మ సంబరాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కోదాడ రోడ్‌లోని సుజుకి షోరూం సమీపంలో డాలర్స్ కాలనీలో శుక్రవారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కాలనీ ప్రెసిడెంట్ బాబు, సెక్రటరీ జి పాపారావు ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. మహిళలు, పిల్లలు బతుకమ్మలను ఒక చోట చేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. బతుకమ్మకు పూజల అనంతరం ప్రసాదాల పంపిణీ చేశారు.

జగ్గయ్యపేటలో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం పట్టణ సమీపంలోని విఎస్‌పి క్వార్టర్స్ వద్ద గల శ్రీ నాగసత్యమ్మ అమ్మవారుని ధనలక్ష్మిగా అలంకరించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు టిఎల్‌ఎన్ ఆచార్యులు, కృష్ణ భరద్వాజ్‌లు ధనలక్ష్మి అమ్మవారిని నోట్లతో అలంకరించారు. జెఎల్‌ఎం ఇన్చార్జి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. జివి సుబ్బారావు, జయలక్ష్మి దంపతుల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఎస్‌పి జెఎల్‌ఎం పూర్వ ఉద్యోగులు వి.ఆంజనేయులు, డివి సుబ్బరాజు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్య సేవలు

- కార్డియాలజిస్ట్ డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : అంతర్జాతీయ స్థాయి కార్పొరేట్ వైద్య సేవలను అతి తక్కువ వ్యయంతో ప్రజలకు అందించడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ అధినేత, ప్రఖ్యాత ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు తెలిపారు. సూర్యారావుపేటలోని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'కార్పొరేట్ క్వాలిటీ.. ఆన్ అఫర్డబుల్ రియాలిటీ' అనే మూల సూత్రంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు అత్యాధునిక వైద్య చికిత్సలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 29న వరల్డ్ హార్ట్ డే నేపథ్యంలో ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకు స్పెషల్ కార్డియాలజీ ప్యాకేజ్‌ను అందుబాటులో తీసుకొస్తున్నామని చెప్పారు. ఈ నెల 28న కృష్ణాజిల్లా అవనిగడ్డలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామ సుందర శివాజీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ సీఈవో, ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆకాశ్ పల్లెం మాట్లాడుతూ.. సామాన్య ప్రజలపై ఆర్థిక భారం లేకుండా కార్పొరేట్ వైద్య సేవలను అందించడమే తమ హాస్పిటల్ ప్రధాన లక్ష్యమని అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రవేశపెట్టిన స్పెషల్ హార్ట్ ప్యాకేజీకి సంబంధించిన బ్రోచర్లను హాస్పిటల్ వైద్యులతో కలిసి డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు, డాక్టర్ ఆకాశ్ పల్లెం ఆవిష్కరించారు. సమావేశంలో డాక్టర్ సిహెచ్.ప్రసాద్ బాబు, డాక్టర్ సింధు చాగంటి, డాక్టర్ బి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గంపలగూడెం: గంపలగూడెం సబ్ స్టేషన్ నుండి టౌన్ ఫీడర్ వరకు శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఆ శాఖ అధికారి కొమ్ము వాసు తెలిపారు. నూతన లైన్ల ఏర్పాటు నేపథ్యంలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పెద్ద కొమెర, చిన్న కొమెర, అమ్మిరెడ్డిగూడెం, గంగ దేవరపాడు, గోసవీడు, రామకష్ణాపురం, మేడూరు గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

'ఎంఆర్ఆర్'లో ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ ఎంఆర్ఆర్ కళాశాలలో శుక్రవారం ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ భాను చందర్ మాట్లాడుతూ ఫార్మసిస్ట్ అనేది కేవలం ఒక వృత్తి కాదని, అది జీవాలను రక్షించే ఒక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ భాను చందర్, ప్రిన్సిపాల్ మాధురి, లెక్చరర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బిఎస్‌హెచ్ ఎయిర్ ఫ్రైయర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గృహోపకరణాలలో ప్రపంచ అగ్రగామి అయిన బిఎస్‌హెచ్ హౌస్ గెరాటే జిఎంబిహెచ్ అనుబంధ సంస్థ అయిన బిఎస్‌హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పండుగ సీజన్ కోసం బాష్ క్రిస్పమాక్స్ ఎయిర్ ఫ్రైయర్‌లను స్వీకరించినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎయిర్ ఫ్రైయర్ విభాగంలోకి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రవేశాన్ని ఎంతో ఉత్సాహంగా ప్రకటిస్తోందని తెలిపారు. సిరి 2 (4 లీటర్లు), సిరి 6 (7.2 లీటర్లు) వేరియంట్లలో అందుబాటులో ఉన్న క్రిస్పమాక్స్ శ్రేణి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆరోగ్యకరమైన వంటల విభాగంలోకి తన వ్యూహాత్మక విస్తరణను సూచిస్తుందని తెలిపారు.

మహిళల సమస్యలపై రాజీలేని పోరాటం : ఐద్వా

ప్రజాశక్తి-విజయవాడ

మహిళల సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె సరోజా, సెంట్రల్ సిటీ కార్యదర్శి జి ఝాన్సీ పిలుపునిచ్చారు. నగరంలోని 23వ డివిజన్ ఐద్వా జనరల్ బాడీ సమావేశం శ్రీశ్రీ భవన్‌లో శుక్రవారం జరిగింది. అనంతరం 11 మందితో ఐద్వా డివిజన్ నూతన కమిటీ ఏర్పడింది. డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా పద్మ, మదర్ బీ ఎన్నిక కాగా, శ్రీవిద్య, నందిని, సూరమ్మ, హసీనా, సునీత, నాగమణి శివమ్మ, పద్మావతి కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సరోజా, ఝాన్సీ మాట్లాడుతూ... మహిళల సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. పనుల్లేక, తగిన కూలి లభించక కుటుంబాలు గడవటం కష్టంగా ఉందని తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పని ప్రదేశాలలో వాళ్లకు రక్షణ కల్పించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అద్దెలకు ఉండే వారికి ప్రభుత్వం ఇస్తానన్న ఇళ్ళు వెంటనే కేటాయించాలని కోరారు.

విజన్-47పై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

ప్రజాశక్తి- నందిగామ : అమరావతి రాజధాని ప్రాంతం అభివృద్ధి, విజన్ 2047పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కార్యక్రమం శుక్రవారం నందిగామ జగజీవన్ రామ్ హాల్లో నిర్వహించారు. సిఆర్‌డిఎకు సంబంధించిన ఆర్వి అసోసియేట్ మేనేజర్ సాయి చంద్ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అమరావతి రాజధానిలో భాగంగా నందిగామ ప్రాంతం 2047 నాటికి ఏ విధంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందని తెలపాలని ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఎ అధికారులు, మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, కమిషనర్ లోవరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము, శ్రీనివాస చారి, కౌన్సిలర్ మారం అమరయ్య, బాపట్ల సాంబయ్య, ఆనంద్, మనబోతుల శ్రీరామ్, వాసవి క్లబ్ అధ్యక్షులు కొప్పు మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి కిటకిట

- శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనం
- దర్శించుకున్న ఏపి, త్రిపుర గవర్నర్లు, మండలి చైర్మన్

మండలి చైర్మన్ మోషేనురాజు



ప్రజాశక్తి - విజయవాడ సిటీ, విజయవాడ, అర్బన్ : ఇంద్రకీలాద్రిపై దేవి నవరాత్రి మహోత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం లో దసరా వేడుకల ఐదో రోజు శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శన మిచ్చారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి సందర్శకులకు అనుమతించారు.

పెరిగిన వివిపిలు, వివిఐపిల తాకిడి

శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను ఏపి, త్రిపుర గవర్నర్లు అబ్దుల్ నజీర్, ఇంద్రసేనా రెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు, రాష్ట్ర మంత్రులు గుమ్మడి సంధ్యా రాణి, వంగలపూడి అనిత, కింజరాపు అచ్చెనాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంఎల్ఏలు యలమంచిలి సుజనాచౌదరి, కామినేని శ్రీనివాస్, కొలికపూడి శ్రీనివాసరావు, మురళీ మోహన్ దర్శించుకున్నారు.

95 వేల మందికిపైగా దర్శనం

ఐదో రోజున దుర్గమ్మ దర్శనం కోసం తరలివచ్చిన యత్రికులతో వేకువజాము నుంచే సర్వదర్శనం క్యూ లైన్‌తోపాటు వంద, మూడు వంద రూపాయల క్యూ లైన్లు అత్యంత రద్దీగా మారాయి. ఓవైపు గంటగంటకూ పెరుగుతున్న యాత్రికులు, మరోవైపు విఐపి, ప్రోటోకాల్ దర్శనం వేళల్లో కాకుండా స్లాట్ దర్శనాల సమయం దాటి వచ్చిన సందర్శకులను నియత్రించలేక అధికారులు ఒకానొక దశలో చేతులెత్తేశారు. రాత్రి 7 గంటల వరకు సుమారు 90 వేల మంది వరకు దుర్గమ్మను దర్శించుకున్నారని దేవస్థానం అధికారులు వెల్లడించారు.

ఆదాయం రూ.28.21 లక్షలు

సాయంత్రం 5 గంటలకు 90వేల మంది దుర్గమ్మను దర్శించున్నారు. రాత్రి 12 గంటల వరకు దర్శించుకునే అవకాశం ఉన్నందున ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. చిన్నారులు తప్పిపోకుండా 6,185 ట్యాగ్లు చిన్నపిల్లలకు వేశారు. 23,656 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. పలు రకాల సేవలు, దర్శన టికెట్ల విక్రయాల రూపంలో సాయంత్రానికి రూ.28 లక్షల 21 వేల 637 ఆదాయం వచ్చింది. 15 రూపాయల లడ్డులు 19,121 విక్రయించగా రూ.2 లక్షల 86 వేల 815, వంద రూపాయల లడ్డు బాక్సు 23,581 విక్రయించగా రూ.23,58,100 ఆదాయం వచ్చింది. పరోక్షంగా జరిగిన ప్రత్యేక కుంకుమార్చనల ద్వారా రూ.15 వేలు, ప్రత్యేక చండీహోమం ద్వారా రూ.4 వేలు, ప్రత్యేక ఖడ్గమాలార్చన ద్వారా రూ.35,812, శ్రీ చక్ర నవావరణార్చాన ద్వారా 6 వేలు, ఫోటో, క్యాలెండర్ల విక్రయం ద్వారా రూ.4890, కేశఖం డన ద్వారా రూ.1,01,520, ఇతరత్రా రూ.4500 ఆదాయం వచ్చింది.

కాణిపాకం దేవస్థానం పట్టు వస్త్రాలు, సారె

సమర్పణదుర్గమ్మకు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం తరపున పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు. ఈసందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఒకసారి, దసరా నవరాత్రులలో మరోసారి దుర్గమ్మకు పట్టు వస్త్రాలు, సారె సమర్పించే సంప్రదాయం ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం దేవస్థాన కార్యనిర్వహణాధికారి పెంచల కిషోర్, స్థానాచార్యులు ఫణీంద్ర స్వామి పాల్గొన్నారు.

కన్నుల పండుగగా నగరోత్సవం

దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఆదిదంపతుల నగరోత్సవం వైభవంగా సాగింది. ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వర స్వామి వారి ఆలయం సమీపంలోని యాగశాలలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన పల్లకిపైన శ్రీ గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వారి అధిరోహించారు. ఆదిదంపతులకు ఆలయ అర్చకులు పూజలు నిర్వహించగా, ఈవో శీనా నాయక్ ఊరేగింపును ప్రారంభించారు.



రాష్ట్ర గరవ్నర్ అబ్దుల్‌నజీర్‌కు చిత్రపటం బహూకరిస్తున్న అధికారులు

త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి చిత్రపటం బహూకరిస్తున్న దృశ్యం

ఎంపి శివనాథ్ పర్యవేక్షణ

దసరా ఉత్సవాలను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పర్యవేక్షించారు. మోడల్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, ఎస్పీ ఆనందరెడ్డి, ఏసీపీ పావని తదితర అధికారులు పాల్గొన్నారు.

నేడు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనం

దసరా ఉత్సవాల ఆరో రోజున ఆశ్వయుజ శుద్ధ పంచమినాడు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా దుర్గమ్మను అలంకరించనున్నారు.

నేడు దర్శన టికెట్ల విక్రయాల నిలిపివేత

శుక్రవారం దర్శన టికెట్ల విక్రయాలను నిలిపివేశామని, యాత్రికులందరికీ ఉచితంగానే దర్శనం సౌకర్యం కల్పిస్తున్నామని దుర్గగుడి ఈవో శీనా నాయక్ తెలిపారు. అయితే నిర్దేశించిన సమయాల్లో విఐపి దర్శనాలు కొనసాగుతాయని చెప్పారు.

పున్నమి ఘాట్లో కళా జాతర

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ ఉత్సవ్ ఐదో రోజు సాంస్కృతిక వేడుకలు శుక్రవారం రాత్రి భవానీపురం పున్నమి ఘాట్ వేదికపై సాగాయి. సాయంత్రం ఆరు గంటల నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు వేలాదిమంది ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మికత, సంప్రదాయం, ఆధునికత, భక్తి, వినోదం వంటి ప్రదర్శనలు సాగి ఘాట్‌ను కళల జాతరగా మార్చాయి. ఐదో రోజు సాయంత్రం పున్నమి ఘాట్లో ప్రధాన ఆకర్షణగా శ్రీ నటరాజ కష్ణ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్యచారిణి కష్ణవేణి బందం ప్రదర్శించిన కష్ణవేణి తరంగం నిలిచింది. విజయవాడ చరిత్ర, సాంప్రదాయం, సంస్కృతివైభవాన్ని ప్రతిబింబించే ఈ నత్యావిష్కరణ ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. పారంపర్యం, ఆధునికత కలగలిపిన ప్రత్యేక నత్యరూపకంతో ఆజిరి నందిని తన ప్రతిభను ప్రదర్శించింది. ఆకర్షణీయమైన భావప్రకటనలు, లయబద్ధమైన కదలికలతో ప్రేక్షకులను కట్టిపడేసింది. భక్తి గీతాల ద్వారా అభిలాషా పాండా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సష్టించింది. కార్యక్రమం ముగింపు భాగంలో డిజె దాండియా నత్యంతో వేదిక జోష్ నింపింది. యువత ఉత్సాహంగా పాల్గొని నవరాత్రి సంబరాలకు మరింత రంగులద్దారు. పాటలు, లయబద్ధమైన కదలికలతో వేదికపై ఉత్సాహం ఉరకలు వేసింది. పున్నమి ఘాట్ వేదికకు హాజరైన ప్రజలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదిస్తూ చప్పట్లతో కేరింతలు కొట్టారు.

గొల్లపూడి ఎగ్జిబిషన్ ఏర్పాట్లపై ఎంపి సమీక్ష

- త్వరలో ఓజి విజయోత్సవ సభ
- 30న కాంతారా ప్రీ రిలీజ్ ఈవెంట్

విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా జరుగుతున్న ఎగ్జిబిషన్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గొల్లపూడి ఎగ్జిబిషన్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈనెల 27న హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకష్ణ దీనిని ప్రారంభించే అవకాశం ఉంది. శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎంపి సమీక్షించారు. ఓజి సినిమా విజయోత్సవ సభ, అక్టోబర్ 2న విడుదలయ్యే కాంతారా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఈనెల 30న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించాలని భావిస్తున్నట్లు ఎంపీ వివరించారు.

బెల్ట్ షాపుల హవా

- బడ్డీకొట్లలో భారీగా మద్యం అమ్మకాలు

ప్రజాశక్తి-ఎ కొండూరు

ఏ.కొండూరు మండలంలో అనధికార బెల్ట్ షాపుల హవా నడుస్తోంది. బడ్డీకొట్ల ముసుగులో భారీగా మద్యం అమ్మకాలకు తెరలేపుతున్నారు. అధికారుల అలసత్వంతో గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. నిన్న, మొన్నటి వరకు ఇళ్లలో రహస్యంగా నిర్వహించిన బెల్ట్ షాపులు నేడు యథేచ్ఛగా సాగుతున్నాయి. నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లోనూ మద్యం ఏరులై పారుతోంది. విచ్చలవిడి బెల్ట్ షాపులపై ప్రజలు తిరుగుబాటు చేస్తుండగా, అధికారులు మామూళ్ల మత్తులో జోగుతూ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.

ఏ కొండూరు, కంభంపాడు, మాధవరం గ్రామాలలో మొత్తం మూడు వైన్ షాపులు ఉండగా.. మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాపులు మాత్రం వందకుపైనే ఉన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నామమాత్రంగా ఉండే బెల్టు షాపులు.. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటి సంఖ్య గణనీయంగా పెరిగింది. వైన్ షాపుల పరిధిలోనే బెల్ట్ షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. వైన్ షాపు యజమానికి రూ.20 వేలు చెల్లిస్తే ఎవరైనా బెల్ట్ షాపు నిర్వహించుకోవచ్చు. దీంతో గ్రామాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వైన్ షాపు యజమానులు సిండికేట్‌గా ఏర్పడి తమ టార్గెట్‌లను చేరుకునేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులు ఇష్టానుసారంగా మద్యం ధరలను పెంచి అమ్ముతున్నట్లు పలువురు ముందు బాబులు ద్వారా తెలుస్తోంది. మ్యాన్షన్ హౌస్ క్వార్టర్ బాటిల్ ఎంఆర్‌పి ధర రూ.130 ఉండగా బెల్ షాపు నిర్వాహకులు రూ.150లకు విక్రయిస్తున్నారు. రాయల్ స్టాక్ ఎంఆర్‌పి ధర రూ.220 ఉండగా రూ.270కు, ఎంసి విస్కి రూ.190లు ఉండగా రూ.240లకు విక్రయిస్తూ మందుబాబుల జేబులకు చిల్లుపెడుతున్నారు. ఒకప్పుడు బెల్టు షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి, కేసులు పెట్టేవారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేయడమే మానేశారు.

నీరు దొరకడం కష్టంగా ఉంది : గిరిజనులు

కిడ్నీ వ్యాధులతో అలమటిస్తున్న ఏ కొండూరు మండల వాసులకు ముఖ్యంగా గిరిజన తండాలకు తాగునీరు దొరకడం కష్టంగా ఉంది. కానీ మద్యం మాత్రం ఏరులైపోరుతోంది. మద్యం సరఫరాపై ఉన్న శ్రద్ధ కిడ్నీల విషయంలో చూపడంలేదని గిరిజనులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు వాపోతున్నారు. రోగాలతో అలమటిస్తున్న తమకు కృష్ణా జలాలను సరఫరా చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు ఏ కొండూరు మండలంలో బెల్ట్ షాపులను నియంత్రించాలని, అలానే అధిక ధరలకు మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆర్మీ వింగ్‌కు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్‌సిసి ఆర్మీ వింగ్ సెలక్షన్స్ నిర్వహించారు. దేహదారుఢ్యం, ప్రతిభ ఆధారంగా ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్న 93 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఎల్‌బిఆర్‌సిఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా సుబేదార్ కుందర్ సింగ్ మాట్లాడుతూ ఎన్‌సిసి ద్వారా మంచి క్రమశిక్షణ, నిబద్ధత, నడత అలవాడతాయన్నారు. "సి" సర్టిఫికెట్‌లో ఉత్తీర్ణులైన 54 మందికి విద్యార్థులకు కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.

కరెన్సీ నోట్లతో దుర్గమ్మ అలంకరణ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని శుక్రవారం మహాలక్ష్మి అలంకరణలో అలంకరించారు. సుమారు రూ.32 లక్షల కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వరి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి : గుమ్మడిదూరు సొసైటీలో శుక్రవారం వెల్దుర్తిపాడు గ్రామస్తులకు యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు పొందూరు శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు సామినేని సైదేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, సకాలంలో యూరియాను సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, గుమ్మడిదూరు గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు రాచవుల ఆంజనేయులు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ ఆర్దల రమేష్ బాబు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక లకిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల కబడ్డీ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎల్‌బిఆర్‌సిఇ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. అప్పారావు మాట్లాడుతూ గెలుపోటములు సహజమని, చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. రెండు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు.

నాగేంద్రబాబుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - తిరువూరు : విద్యా రంగంలో విశిష్టమైన సేవలందించి, ఇంజనీరింగ్ విద్యార్థులను సమాజానికి ఆదర్శప్రాయులుగా తీర్చిదిద్దుతున్న తిరువూరు శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర బాబుకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. హైదరాబాద్ బిర్లా ప్లానిటోరియం, భాస్కర ఆడిటోరియంలో శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో ఆయనకు ఈ గౌరవం దక్కింది. శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాలను నాక్ ఏ గ్రేడ్ గుర్తింపుతో పాటు ఆటోనోమస్ హెూదా దిశగా తీసుకెళ్లడంలో నాగేంద్రబాబు పాత్ర అపారమని పలువురు వక్తలు కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన సిలబస్, ఆధునిక లాబొరేటరీలు, రీసెర్చ్ సౌక ర్యాలు కల్పించడం ద్వారా ఆయన విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు నెలకొల్పారని ప్రశంసించారు. విద్యా రంగానికి చేసిన అపూర్వమైన సేవలను గుర్తిస్తూ నాగేంద్రబాబును ఘనంగా సన్మానించారు.

నేడు వాహనాలకు వేలం

ప్రజాశక్తి-మైలవరం : ప్రోహిబేషన్ ఎక్సైజ్ స్టేషన్ మైలవరం పరిధిలోని వివిధ కేసులలో పట్టుబడిన నాలుగు వాహనాలకు శనివారం బహిరంగ వేలం జరుగుతుందని మైలవరం ప్రొవిషన్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో మూడుసార్లు వేలం పాట నిర్వహించగా నాలుగు వాహనాలను కొనటానికి ఎవరూ ముందుకు రానందున మరొకసారి వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

2 వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి -కంచికచర్ల : దసరా నవరాత్రి ఉత్సవాలు 5వ రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వసంత కాలనీలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ దేవిని అన్నపూర్ణ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్, పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు, రోజా రమణి దంపతుల విరాళంతో 2 వేల మందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు ప్రారంభించారు.

కంచికచర్ల ఎంపిడిఒగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా డి వెంకటేశ్వరరావు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపిడిఓగా పని చేసిన లక్ష్మీ కుమారి పదోన్నతిపై నందిగామ డీఎల్డీఓగా వెళ్ళారు. ఆమె స్థానంలో కృష్ణాజిల్లా పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఓగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు పదోన్నతిపై కంచికచర్ల ఎంపీడీవోగా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం కంచికచర్ల ఎంపిడిఓగా ఆయన బాధ్యతలు స్వీకరించారు.

ఘనంగా ఐలమ్మ జయంతి

ప్రజాశక్తి-మైలవరం : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక పోషించిన చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మల్లెల రాధాకృష్ణ, రాచూరి కృష్ణ, బుద్ధవరపు వెంకటరావు, శేషగిరి, పాల్గొన్నారు.

సమస్యలపై ఐక్యంగా పోరాడాలి : సిఐటియు

ప్రజాశక్తి-గంపలగూడెం

కార్మికులంతా ఏకమై ప్రభుత్వాలపై పోరాటం చేయాలని ఎన్టీఆర్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం తోటమాలలో మండల కార్యదర్శి జానపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మండల మహాసభ జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. బూర్జువ పార్టీలు కార్మికుల అణచివేతలో ఏకమవుతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో అన్ని రంగాల కార్మికులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం అధ్యక్షుడు గువ్వల సీతారామరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి బి వెంకటేశ్వరరావు పలు అంశాలపై ప్రసంగించారు.

పలు తీర్మాణాలు ఆమోదం

సభలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఐసిడిఎస్ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పింఛన్ పంపిణీ నుండి తొలగించాలని, ఆశ, ఐసిడిఎస్ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, కట్టలేరుపై వంతెనను వెంటనే నిర్మించాలని, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ.19 వేలు ఇవ్వాలని, పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలని, కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, తదితర డిమాండ్లను ఏకగ్రీవంగా ఆమోదించారు.

సభలో మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు మండల కార్యదర్శిగా జానపాటి వెంకటేశ్వరరావు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కో-కన్వీనర్లుగా మల్లవరపు కుటుంబరావు, ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు, ఎస్‌కె నజీమా తోపాటు మరో 18 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కొనసాగుతున్న ఉత్సవాలు

ప్రజాశక్తి-గుడివాడ : విజయదశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాల 4వ రోజు శుక్రవారం అమ్మవారి దేవాలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానములో జరుగుతున్న శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు శ్రీగజలక్ష్మీదేవి అవతారంలో దర్శినమిచ్చారు. ఉత్సవ కమిటి చైర్మన్ పట్టపు చిన్న, కమిటి సభ్యులు, కార్యనిర్వహణాధికారి గోపాలరావుల నేతృత్వంలో అమ్మవార్కి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకర స్వామి వారి దేవస్థానము నందు శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవములలో భాగంగా శుక్రవారం శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శినమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము కమిటి చైర్మన్ నెరుసు బోసు, ఇఓ కందుల వెణుగోపాలరావు, పట్టణ ప్రముఖులు, అర్చకులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అవతారంలో దర్శనం

ప్రజాశక్తి- నందివాడ : మండలంలోని ఇలపర్రు పంచాయతీ లక్ష్మనరసింహపురం గ్రామంలో దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సుమారు 16,23,200 రూపాయలతో నగదుతో మహాలక్ష్మి అవతారంలో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని భక్తులందరూ అమ్మవారిని దర్శించుకున్నారు.

మహాలక్ష్మి దేవిగా దర్శనం

ప్రజాశక్తి-మొవ్వ : దసరా నవరాత్రి వేడుకలలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే వేదపండితులు శిష్టా శ్రీమన్నారాయణ (మచిలీపట్నం) ఆధ్వర్యంలో డాక్టర్ చింతా రవి బాలకృష్ణ దంపతులు చండీ హెూమం నిర్వహించగా, విశ్రాంతి ఉపాధ్యాయులు చింతలపాటి రామకష్ణ (ఉయ్యూరు) ఆధ్వర్యంలో రామలింగేశ్వరునికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు.

వెండిగిన్నెలు అందిస్తున్న దృశ్యం

దేవస్థానానికి వెండి గిన్నెలు వితరణ

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధిలోని బల్లిపర్రు గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంకు విజయవాడకు చెందిన జాస్తి నాగేశ్వరావు కామాక్షి దంపతులు గురువారం వెండి తీర్థపు గిన్నె, వెండి కుంకుమ గిన్నె లను వితరణగా సమర్పించారు. 194 గ్రాముల బరువుతో సుమారు 24,700 రూపాయల విలువగల వస్తువులను గ్రామస్తుడు తమ్మారెడ్డి సంజీవరావు చేతుల మీదగా దేవస్థానం అధికారి పివిఎన్వి ప్రసాద రావుకు అందజేశారు.

కొండలమ్మ దేవస్థాయంలో యాత్రికుల సందడి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని గుడ్లవల్లేరు ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవి కుమార్ దంపతులు దసరా నవరాత్రుల్ని పురస్కరిం చుకుని శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించి అమ్మవారి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. తొలుత ఆయన పేరిట అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలను ఒనరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, మాజీ సర్పంచి కొడాలి రామరాజు, పోలవరపు వెంకట్రావు, చాపరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే దసరా నవరాత్రుల్ని పురస్కరించు కుని భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి సహస్రనామార్చన, శీఘ్ర వివాహమునకు కుజదోష పరిహారమునకు, శ్రీ అమ్మవారి మూల మంత్ర హవన ములు జరిగాయి. అనంతరం లక్ష కుంకుమార్చన పూజ నిర్వహించారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

దసరా కాంతులతో కొండలమ్మ ప్రాంగణం

శ్రీ కొండలమ్మ తల్లి అమ్మవారి ఆలయం విద్యుద్దీపాలతో శోభాయమానంగా మారిపోయింది. ప్రధాన రహదారిపై భారీ టార్పాలిన్ మండపానికి కాంతులు, అమ్మవారి కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్‌లకు విద్యుద్దీపాలు, అమ్మవార్ల ప్రతిమలు, అనివేటి మండపాలపై రంగు రంగుల విద్యుద్దీపాల కాంతులీనుతున్నాయి.

నవ రాత్ర మహెూత్సవాల్ని పురస్కరించుకుని ప్రదర్శించిన నాటక, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులకు మానసికోల్లాసం కలిగించాయి. గుడివాడ పాదర్తి సిస్టర్స్ వారిచే కూచిపూడి నత్యప్రదర్శన, చిన్నాపురం శ్రీ బాలసరస్వతి నాట్యమండలి వారిచే బాలనాగమ్మ అను పౌరాణిక నాటకం వంటి కార్యక్రమాలు భక్తుల్ని అలరించాయి.

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక ఎజెష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు హాలులో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్వో కే చంద్రశేఖరరావుతో కలిసి ఇటీవలి జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో జిల్లాకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చించిన అంశాలు, అదేవిధంగా కలెక్టర్, జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో ప్రస్తావించిన సమస్యలపై వివిధ శాఖల అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీలలో అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 4వ జిల్లా కలెక్టర్ల సదస్సులో జిల్లాకు సంబంధించి చర్చించిన సమస్యలపై ప్రత్యేక దష్టి పెట్టి పరిష్కారానికి కషి చేయాలని, ప్రతి శాఖకు సంబంధించిన పనుల్లో పురోగతి సాధించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా తన దష్టికి వచ్చిన పలు సమస్యలపై స్పందించి పరిష్కరించాలని వాట్సాప్ ద్వారా కూడా సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వటం జరుగుతోందని, అయితే కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొన్ని సమస్యలు అపరిష్కతంగా ఉంటున్నాయని, వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.ఈ సమావేశంలో బందరు, ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు కే స్వాతి, బీఎస్ హేలా షారోన్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని తాడేపల్లిలో ప్రవాస భారతీయులు సూరపనేని శ్రీనివాస్ -నాగప్రియ దంపతులు ఆర్థిక సహకారంతో చెన్నై శంకర నేత్రాలయం కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 26వ తేదీ వరకు ఉచితంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరం శుక్రవారంతో ముగిసింది. చెన్నై నేత్ర వైద్యాలయం కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అలెక్స్, డాక్టర్ ఓవియా ఆధ్వర్యంలో 638 మంది కి గత తొమ్మిది రోజులుగా నేత్ర వైద్య పరీక్షలు జరిపారు. వీరిలో 118 మందికి శుక్లాల నేత్ర శస్త్ర చికిత్సలు చేశారు. 111 మందికి చెన్నై నేత్ర వైద్యశాలకు నేత్ర పరీక్షలకు వెళ్లాలని సూచనలు సలహాలను అందజేశారు. నేత్ర శస్త్ర చికిత్సలు జరిపిన 118 మంది నేత్ర రోగులకు నల్ల కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. వచ్చే నెలలో 23, 24 తేదీల్లో వీరికి తెల్ల కళ్ళజోళ్లను అందజేస్తామన్నారు. ఈ వైద్య శిబిరాన్ని తెదేపా నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, సూరపనేని వెంకట్రావు, యార్లగడ్డ వీరభద్ర రావు, గొర్రెపాటి సురేష్ ,మొవ్వ శ్రీరామమూర్తి, రైతు సంఘం జిల్లా నాయకులు సురేంద్రనాథ్ బెనర్జీ, తదితర ప్రముఖులు పర్యవేక్షించారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు మండల పరిషత్ కార్యాలయంలో పామర్రు, పమిడిముక్కల మండలాలకు సంబంధించిన ఎంపీపీ, సర్పంచ్ లకు స్థానిక సుస్థిర అబివృద్ధి లక్ష్యాలు అంశంపై రెండురోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ ట్రయినింగ్ ప్రోగ్రాంను పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి,పలుగ్రామాల సర్పంచ్ లు,సెక్రటరీలు,సివిల్ సప్లైస్ డిటీ, ట్రయినర్ సలాం తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సీఎంఆర్ఎఫ్ చెక్కులును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఇరువురు లబ్ధిదారులకు రూ ఐదు లక్షల ఇరవై మూడు వేల 184ను అందజేశారు. గత 16 విడతల్లో మొత్తం 592 మంది లబ్ధిదారులకు రూ నాలుగు కోట్ల 39 లక్షల 75 వేల 442 లను ప్రభుత్వం అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం పేదల దరఖాస్తులను పార్టీలకు అతీతంగా ఆమోదిస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మండలి వెంకట్రావు పాల్గొన్నారు

ఆకట్టుకున్న కూచిపూడి నాట్య ప్రదర్శన

ప్రజాశక్తి-ఘంటసాల: దేవిశరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా ఘంటసాలలోని సత్రం సెంటర్ వద్ద ఉన్న శ్రీరామాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిసున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం మెహర్ నత్యనికేతన్ – చల్లపల్లి వారి ఆధ్వర్యంలో దాలిపర్తి మెహర్ మాస్టర్ పర్యవేక్షణలో చిన్నారులు కూచిపూడి నాట్య ప్రదర్శన చేశారు. మహేశ్వరి, మహాకాళి, భామ కలాపం నత్య ప్రదర్శన చేశారు. అఖిలాండేశ్వరి, చాముండేశ్వరి వివిధ రకాల భంగిమలతో కూడిన నత్యాలు చేశారు. రసజ్ఞులైన ప్రేక్షకులు కూచిపూడి నత్య ప్రదర్శనను ఆసాంతం తిలకించారు. పోతర్లంక వెంకటేశ్వరరావు మాస్టర్ సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షురాలు ఆదిరాల దుర్గాభవాని, పోతార్లంక శ్రీనివాసరావు, పోతార్లంక వెంకటేశ్వరరావు, ఆదిరాల రాముడు, సత్యనారాయణ, ప్రసాద్, భవానీలు పాల్గొని ఏర్పాట్లు పర్యవేక్షించారు.

3న 'అందరికీ న్యాయ సహాయం'పై పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : న్యాయసేవలు ప్రజలందరికి ఎటువంటి తార తమ్యాలు లేకుండా సమానంగా అందాలని, అపుడే న్యాయ వ్యవస్థపై నమ్మకం, విశ్వాసం కలుగు తుందని గన్నవరం మండల సర్వసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డా. ఎస్ అరుణశ్రీ పేర్కొన్నారు. 'న్యాయ సహాయం ద్వారా అందరికీ న్యాయం " అనే కార్యక్రంపై పోటీలు అక్టోబర్ 3న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ పరిధిలో ఉన్న రెండు మండలాల్లో ఉన్న కవులు, కళాకారులు, యువత, విద్యార్థినీ విద్యార్థులు, స్వచ్ఛంద సేవాసంస్థలు వారు పాల్గొనవచ్చన్నారు. ం. ఈ అంశం పై ఫోటోగ్రఫీ, స్కెచ్, వీడియోలు, పెయింటింగ్ ' వేసినవారు వాటిని మండల్ లీగల్ సర్వీసెస్ కు అప్పగించాలన్నారు.

మొబైల్ టాయిలెట్లు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం మొబైల్ టాయిలెట్స్ ప్రారంభిం చారు. ప్రభుత్వ కార్యాల యాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మొబైల్ టాయిలెట్ ప్రారంభించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మచిలీపట్నం కార్పొరేషన్ 45వ డివిజన్లో ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో గల ట్రెజరీ ఆఫీస్, తాలూకా పోలీస్ స్టేషన్, అంగన్వాడి ఆఫీస్, సబ్ జైలు, జ్యూడిషియల్ మ్యాజిస్ట్రేట్ కోర్ట్ పలు రకాల ఆఫీసుల పనిమీద వచ్చే ప్రజలు, ఆఫీసులో సిబ్బంది మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నందునా వీటిని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

శరవేగంగా రోడ్డు పనులు

ప్రజాశక్తి-గన్నవరం : ఆహా ఎన్ని రోజులకు ఈ రోడ్డును చూశాం.. ఎంత బాగుందో.. ఇది గన్నవరం పట్టణంలో ఎవరి నోట విన్నా ఇదే మాట. ఐదు నెలల నుంచి ఆగిరిపల్లి రోడ్డు పనులు కొన..సాగడంతో ప్రయాణికులు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కషితో రోడ్డు విస్తరణ కోసం ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు నిధులు కేటాయించింది. పనులు ప్రారంభించిన దగ్గర్నుంచి అనేక అడ్డంకులు, వర్షాలతో ఇబ్బందులు వచ్చి పడ్డాయి. అయితే పంచాయతీరాజ్ మండల ఏఈ దాస్.. ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ పనులను రోజూ పర్యవేక్షిస్తూ పరుగులు పెట్టించారు. కాంట్రాక్టర్ వెంకటరత్నం కూడా యంత్రాలతో పాటు సిబ్బందిని అందుబాటులో పెట్టి రోడ్డుకి ఇరువైపులా సిమెంట్ డ్రైనేజీ నిర్మాణం చేయించారు. ఆ తర్వాత సెంట్రల్ డివైడర్ నిర్మాణం పూర్తి చేశారు. అధికారులు పనులు వేగం చేయిస్తూ రోడ్డు నిర్మాణం చివరి దశకు తీసుకొచ్చారు. కార్యాలయం దగ్గర నుంచి జాతీయ రహదారి వరకు ఒకవైపు కంకర పరిచారు. తారు రోడ్డు వేసిన తర్వాత మరో వైపు రోడ్డు నిర్మాణం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఆ తర్వాత రెవెన్యూ కార్యాలయం నుంచి మసీదు వరకు కూడా విస్తరణ పనులు ఉంటాయని అంటున్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి.-గన్నవరం : విలేజ్ రీకన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, లిటిల్ హెూప్ ట్రస్ట్ సహకారంతో శుక్రవారం గన్నవరంలోని చెంచు కాలనీకి చెందిన 80 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, అవసరమైన అభ్యాస సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు చిన్నారావు విప్పర్తి, జాస్మిన్ కొమ్ము, కార్లా అన్ని పద్మ, హాజరయ్యారు.

శివరామకృష్ణకు పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం కొత్త మాజేరు పంచాయతీ శివారు పాత మాజేరులో మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శివరామ కృష్ణను శుక్రవారం నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. ఇటీవల ఆపరేషన్ చేయించుకుని ఇంటికి చేరుకున్న శివరామకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.జనసేన పార్టీ మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలశెట్టి బాలనాగేశ్వరరావు పాల్గొన్నారు.

కాలేజీ ప్రోత్సాహమే నా విజయానికి పునాది

- కెబిఎన్ ఫ్రెషర్స్ డే వేడుకల్లో సుడిగాలి సుధీర్

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : కెబిఎన్ కాలేజీ ప్రోత్సాహమే నా విజయాలకు పునాది అని 'జబర్దస్త్' ఫేం సుడిగాలి సుధీర్ తెలిపారు. కె.బి.ఎన్. కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం ఎంతో సందడిగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధీర్ మాట్లాడుతూ.. కెబిఎన్ కాలేజీ ఇచ్చిన అండదండల వల్లే ఇప్పుడు నటుడిగా ఎన్నో విజయాలు సాధించానని తెలిపారు. యువత తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఉన్నతస్థానాలకు ఎదగాలని సూచించారు. జబర్దస్త్ టీం బుల్లెట్ భాస్కర్, ఆటో రాంప్రసాద్, నరేష్ స్కిట్స్ ప్రదర్శించి, స్టూడెంట్స్‌ని ఉత్సాహపరిచారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థుల టాలెంట్‌ను ప్రోత్సహించేందుకు తమ కళాశాల ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, కమిటీ ప్రెసిడెంట్ ఉసిరిక ఉమామహేశ్వరరావు, సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పాల్గొన్నారు. డ్రమటిక్ అసోసియేషన్ ఇన్చార్జ్ పి.స్వప్న ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక అంశాలు ప్రదర్శించారు.

నేడు బిఎస్ఎన్ఎల్ 4జీ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బిఎస్ఎన్ఎల్ 4జీ నెట్వర్క్ సేవలను ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభించనున్నట్లు బిఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.శేషాచలం తెలిపారు. చుట్టు గుంటలోని బిఎస్ఎన్ఎల్ కార్యాల యంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడంలో భాగంగా ప్రధాన మంత్రి శనివారం 4జీ సేవలు ప్రారంభిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కూడా సేవలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ సేవలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నగరంలోని ఎ కన్వెన్షన్ హాల్‌లో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొంటారని అన్నారు. డిజిటల్ భారత నిధి ద్వారా మన రాష్ట్రంలో 2641 మారుమూల గ్రామాలకు కూడా 4జీ సేవలు అందుతాయని తెలిపారు.

రోడ్లకు మరమ్మతులు : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ

నగరంలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులు చేపట్టాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని గురునానక్ కాలనీ, ఎన్ఎసి కల్యాణ మండపం, రమేష్ హాస్పిటల్ సిగ్నల్స్, బెంజ్ సర్కిల్, వెటర్నరీ హాస్పిటల్, ఎంజీ రోడ్డు, కృష్ణలంక, వినాయకుని గుడి, కష్ణవేణి ఘాట్, కేశఖండనశాల, హెూల్డింగ్ ఏరియా, కెనాల్ రోడ్, క్యూ లైన్ ప్రాంతాలలో శుక్రవారం పర్యటించిన కమిషనర్, ఆయా ప్రాంతాల్లోని రహదారులు, శానిటేషన్, దసరా ఉత్సవాల నిర్వహణ తీరును కమిషనర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గుంతలను వెంటనే పూడ్చాలని, రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండరాదని, అధికారులను ఆదేశించారు. కృష్ణలంక సాయిబాబా గుడి వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, ఆరోగ్యకరమైన వాతావరణం అన్న క్యాంటీన్లో నెలకొల్పాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రహదారులను పరిశీలిస్తున్న కమిషనర్

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-విజయవాడ : పారిశుధ్య కార్మికులకు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి, పలు వైద్య పరీక్షలతోపాటు ఉచితంగా మందులు పంపిణీ జరిగింది. నగర కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు రాజీవ్ నగర్ ప్లే స్కూల్ మెటాలిటీ హాస్పిటల్, విద్యాధరపురం మెటాలిటీ హాస్పిటల్, కష్ణలంక కొడాలి పున్నయ్య మెటర్నిటీ హాస్పిటల్‌లో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు ఆరోగ్య శిబిరంలో పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆరోగ్య భీమా, ఆభా కార్డుల గురించి అవగాహన కల్పించారు.

పారదర్శకంగా మెగా డిఎస్‌సి

కెడిసిసి బ్యాంక్ అధ్యక్షులు నెట్టెం

ప్రజాశక్తి-విజయవాడ : రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో మెగా డీఎస్సీని 150 రోజుల్లో పూర్తి స్థాయిలో నిర్వహించి, ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించినట్లు మాజీ మంత్రి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ అన్నారు. విజయవాడ ఆటోనగర్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పారదర్శకంగా మెగా డిఎస్‌సిని నిర్వహించారని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), నాయకులు కొట్టేటి హనుమంతరావు, ఎస్ఎం ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలు తొలగించాలి : సిపిఎం

ప్రజాశక్తి-విజయవాడ

వాంబే కాలనీ "జి"బ్లాక్ రైల్వే ట్రాక్ ఇళ్ల ఎదురుగా పిచ్చి మొక్కలు పెద్ద ఎత్తున పెరిగిపోయి చెట్ల మధ్యలో పాములు, తొండలు, విషపురుగులు ఇళ్లల్లోకి చొరబడటంతో ప్రమాదాలకు నిలియంగా మారిందని సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావు పేర్కొన్నారు. గత మూడు రోజుల క్రితం "జి"బ్లాక్ ప్లాట్ నెంబర్ 646లో నివాసముంటూ పాము కాటుకు గురైన ఎల్.అరుణను సిపిఎం నాయకులు శుక్రవారం పరామర్శించి, సంఘటనకు దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ... వాంబేకాలనీ "జి" బ్లాక్ రైల్వే ట్రాక్ ఇళ్ల ఎదురుగా పిచ్చిమొక్కలు పెరిగిపోయి, పాముల బెడద ఎక్కువైందన్నారు. "జి" బ్లాక్‌లో నివాసముంటున్న అరుణ గత మూడు రోజుల క్రితం పాము కాటుకు గురై చికిత్స కోసం రూ. లక్ష వరకు ఖర్చు చేశారన్నారు. పన్నెండేళ్ల ఆర్.ధనరాజు పాము కాటుకు గురై చికిత్స పొంది ఇటీవలే డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని పిచ్చి మొక్కలను తొలగించి, మురుగు కాలువలు శుభ్రం చేసి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. వాంబే కాలనీలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పెంచి ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కమిటీ సభ్యులు ఎస్.కె పీరు సాహెబ్, మహిళా శాఖ కార్యదర్శి ఎ.రత్నకుమారి, స్థానిక సిపిఎం నాయకులు ఎస్.అప్పన్న, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.